క్లుప్తంగా

జోడో యాత్రను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న 'హాథ్ సే హాథ్ జోడో' యాత్రను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని గుంటిమడుగు(గుడి నుండి) 'హాథ్ సే హాథ్ జోడో' కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

కొండమల్లేపల్లి : టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏబీవీపీ జిల్లా ఇన్‌చార్జ్ కొత్త అఖిల్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. టీఎస్‌పీఎస్సీ తీరు నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లేలా ఉందన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



పరీక్ష సామగ్రిని అందజేస్తున్నచంద్యానాయక్

పెద్దవూర : విద్యార్థులు ప్రాథమిక దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాని సాధనకు కృషి చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పాల్తీ చంద్యానాయక్ అన్నారు. గురువారం మండలంలోని పాల్తీతండాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాల్తీ శ్రీధర్‌నాయక్, ఆర్థోపెడిక్ డాక్టర్ పాల్తీ శ్రీకాంత్‌నాయక్‌లు తమ సొంత ఖర్చులతో తంగెళ్లతండాలో గురుకుల పరీక్షలకు సిద్ధమవుతున్న 120మంది విద్యార్థులకు అందించిన పరీక్ష సామగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోటిబిచ్యా, నాట్కో ట్రస్ట్ ఎగ్జిక్యూటీవ్ జీఎల్ఎన్ రావు, వస్రాం నాయక్, గణేష్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాభిశిల ఉత్సవాలకు విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న దేవేందర్ నాయక్

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న నూతన నాభిశిల ఉత్సవాలకు గాను తనవంతుగా దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ గురువారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాభిశిల ఉత్సవాలను ప్రజలు సమష్టిగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పస్నూరి యుగేందర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాధవరెడ్డి, యాదగిరి, లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సామాజిక తనిఖీ

దేవరకొండ : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా 2019నుంచి 2023మార్చి వరకు దేవరకొండ మండల పరిధిలోని 39 గ్రామపంచాయతీల్లో చేపట్టిన కరూ.23కోట్ల పనులకు సంబంధించిన 12వ విడత సామాజిక తనిఖీ బుధవారం ముగిసింది. దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో రెండు రోజులు పాటు నిర్వహించిన సామాజిక తనిఖీలో భాగంగా మంగళవారం 12గ్రామ పంచాయతీల ఉపాధి పనుల తనిఖీ నిర్వహించగా బుధవారం మిగిలిన 27పంచాయతీల్లో చేపట్టిన ఉపాధిహామీ పనులు, కూలీల చెల్లింపులు, పని ప్రదేశంలో కూలీలకు వసతుల కల్పన, జాబ్ కార్డులు వంటి అంశాలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధిహామీ పథకంలో చేపట్టే పనులు, కూలీల చెల్లింపులు పారదర్శకంగా ఉండేందుకు గాను ప్రభుత్వం చేపట్టిన సామాజిక తనిఖీలో పలు అభ్యంతరాలు వచ్చినట్లు సోషల్ ఆడిట్ అధికారులు గుర్తించారు. మండల పరిధిలోని 39 గ్రామపంచాయతీలకు గాను రూ.23లక్షల మేర అభ్యంతరాలు రాగా త్వరలోనే ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 25న ప్రారంభమయ్యే సీపీఐ ప్రజా చైతన్య జీపు యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ప్రజా చైతన్య జీపు యాత్ర కరపత్రాలను పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండీ.సయ్యద్, లింగానాయక్, వెంకన్న, గోగుల యాదగిరి, పసుపులేటి సోమయ్య, బంటు బుచ్చయ్య, అచ్చాలు, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

• ఎమ్మెల్యే రవీంద్రకుమార్



డిండి: రహమంతాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



విద్యార్థులకు ప్రతిభా అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

డిండి : రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని రహమంతాపూర్, తవక్లాపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతు పండించిన చివరి గింజ వరకూ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని డిండి పట్టణంలోని షాదీఖానా వద్ద ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిరుపేద ముస్లింలకు ప్రభుత్వం తరుపున అందించే తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్‌వీఆర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాగార్జునరెడ్డి, శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, జి.శ్రీను, బి.శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రావు,బి. తిరుపతయ్య, ఈశ్వరయ్య, ఎంఏ.ఖలీం,రశీదు, నిరంజన్, అయూబ్, గుర్రం సురేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

దేవరకొండ : కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొర్రోనితండాకు చెందిన పలువురు గురువారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రమావత్ రవంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా చూడాల్సి బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమావత్ దస్రునాయక్, కేసాని లింగారెడ్డి, తులసిరాం, లాలునాయక్, కృష్ణ, భీమానాయక్, శంకర్‌నాయక్, ఇద్దయ్య పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు

పెద్దఅడిశర్లపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండంలోని అక్కంపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తేరా ఫౌండేషన్ వారి ఆర్థిక సహకారంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురి విద్యార్థులకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం, ప్రతిభా అవార్డులు తేరా ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేసి మాట్లాడారు. అనంతరం కోదండాపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఏడుకొండల్ యాదవ్, ఎంఈఓ తరి రాము, చందూ, నర్సింహ, పరమేష్ పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

మిర్యాలగూడ : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చేపట్టిన ×హాథ్ సే హాథ్ జోడో౯ యాత్ర గురువారం దామరచర్ల మండలంలోని కొత్తపేటతండా, గోన్యాతండా, దూదియాతండా, కేజేఆర్ కాలనీ, కేతవతండా, పెద్దతండా, దిలావర్‌పూర్‌తండా గ్రామాల్లోకి చేరుకోగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బాలు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, సర్పంచ్ సీతారాంనాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చాంద్, గౌస్, వేణునాయక్, దినేష్, బాలు, ప్రతాప్, మధు, భద్రు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం : బీఎల్ఆర్



జోడో యాత్రలో మాట్లాడుతున్న బీఎల్ఆర్

మిర్యాలగూడ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఎల్ఆర్ నిర్వహిస్తున్న 'హాథ్ సే హాథ్ జోడో' యాత్ర గురువారం మిర్యాలగూడ మండలంలోని కొత్తపేటతండా, లక్ష్మీపురం, రుద్రారం, కొత్తగూడెం గ్రామాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు మీ అబ్బా సొత్తు నుంచి అందిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఈఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రజిత, దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మంగమ్మసైదులు, బక్కారెడ్డి, పీతాంబర్‌రెడ్డి, నెహ్రూ, భూక్యా శ్రీను, బాల సైదులు, సైదులు, శ్రావణి, శ్రీను, బొడ్డు మల్లయ్య, వెంకట్‌రెడ్డి, కడియం ఇజ్రాయెల్, రుషేశ్వర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

అనాథలకు అండగా 'వన్ చాలెంజ్'



అనాథ చిన్నారులకు ఆర్థికసాయం డీడీలు అందజేస్తున్న సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డి

నిడమనూరు : అనాథ చిన్నారుల పిల్లల చదువులు మధ్యలో ఆగిపోకూడదన్న లక్ష్యంతో పటాన్ చెరువు సీఐ నూకల వేణుగోపాల్‌రెడ్డి ఏర్పాటు చేసిన వన్ చాలెంజ్ సంస్థ అండగా నిలుస్తుంది. దాతల సహకారంతో మండంలంలోని ఐదుమంది చిన్నారులకు రూ.2.10లక్షలను డీడీ రూపంలో వారికి పటాన్‌చెరువులో బుధవారం అందజేశారు. మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన వంగాల లిఖిత, వంగాల లావణ్య, చిలుకల నేహ, చిలుకల వర్షిత్‌లకు ఒక్కొక్కరి పేరున రూ.35వేల చొప్పున డీడీ తీసి వారికి అందజేశారు. నిడమనూరుకు చెందిన గుంజా కీర్తనకు రూ.70వేల డీడీని సీఐ అందజేశారు. వన్‌చాలెంజ్ సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తున్నారని తెలుసుకున్న పటాన్ చెరువలోని ఎంఎస్ఎస్ సంస్థ వారు వినాయక లడ్డూను వేలం వేయగా వచ్చిన సొమ్ము రూ.2.10లక్షలను వన్ చాలెంజ్ సంస్థకు అందజేశారు. అలా వచ్చిన డబ్బులను ఈ అనాథ చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గండికోట యాదగిరి, సయ్యద్ జాన్, గజ్జి శ్రీను, రామలింగం, సైదిరెడ్డి, పవన్ చారి, సాయి కృష్ణ, శశాంక్, శేషు తదితరులున్నారు.

రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్

మిర్యాలగూడ : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌యార్డులో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతుల సమస్యల పరిష్కారం కోసమే తాను చొక్కా విప్పి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వరి కోతలు ప్రారంభమై ధాన్యాన్ని మార్కెట్‌యార్డుకు తీసుకొచ్చి 20రోజులవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి కొనుగోలు చేయాలన్నారు. లేనట్లయితే రైతులతో కలిసి ఆందోళనలను చేపడ్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నందికొండలో పరుగులు పెడుతున్న అభివృద్ధి



ముస్లింలతో ఉపవాస దీక్షను విరమింపజేస్తున్న ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే నోముల



హాలియాలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

నాగార్జునసాగర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ఆధ్వర్యంలో నందికొండలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, ఎక్కడా చూసిన విశాలమైన సీసీరోడ్లు కనిపిస్తున్నాయన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నందికొండ మున్సిపాలిటీ రెండో వార్డులోగల మసీదులో ముస్లిం సోదరులు గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో స్థానిక ఎమ్మెల్యే భగత్‌కుమార్‌తో కలిసి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొని ఉపవాసదీక్షను విరమింపజేశారు. అనంతరం బడుగుల లింగయ్య మాట్లాడారు. ఎమ్మెల్యే రామ్మూర్తి యాదవ్ ఉన్న సమయంలో సాగర్‌కు బాగా వచ్చేవాడినని ఆనాటి సాగర్‌కు నేటి నందికొండకు ఎంతతేడా ఉందో యువత గమనించాలన్నారు. ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ కేసీఆర్ ఆధ్వర్యంలో ముస్లింలు, హిందువులు, క్రైస్తవులు అనే తేడా లేకుండా అంతా అన్నదమ్ములవలే కలిసి ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్‌చైర్మెన్ బిన్ని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు కర్ణబ్రహ్మానందరెడ్డి, రాంబాబు, కౌన్సిలర్ రమేశ్, పార్టీ కార్యదర్శి కృష్ణయ్య, షబ్బీర్, రాహుల్‌యాదవ్, ఆడెపురామలింగయ్య, శ్రీను, చెన్నకేశవులు, కండెల వెంకటేశ్వర్లు, సుభాని, హర్షద్, నజీర్, బాబా, సర్వర్ పాల్గొన్నారు.

హాలియా : రాష్ట్రంలోని నిరుపేదలను ఆదుకునేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియా పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో అనుముల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 85మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని నిడమనూరు, త్రిపురారం మండలాలకు చెందిన 64మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరైన రూ. 26లక్షల 30వేల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకి పంపిణీ చేసి మాట్లాడారు. అలాగే పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి నిర్వహిస్తున్న సీపీఆర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే నోముల భగత్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెద్దులు, రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పార్వతమ్మశంకరయ్య, కమిషనర్ వీరారెడ్డి, మార్కెట్ చైర్మన్లు వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

డాక్టర్ అబ్బుల్‌కు ఎమ్మెల్యే నివాళి

పట్టణానికి చెందిన డాక్టర్ తస్నీరు హరీశ్‌బాబు తండ్రి డాక్టర్ అబ్బుల్ ప్రథమ వర్ధంతి హాలియాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నోముల భగత్ హాజరై డాక్టర్ అబ్బుల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, హాలియా, నిడమనూరు మార్కెట్ కమిటీల చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు వెంకటయ్య, కౌన్సిలర్లు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు సైదులు, మార్కెట్ డైరెక్టర్ రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ మంగ, మున్సిపల్ కమిసనర్ వీరారెడ్డి, సర్పంచ్‌లు ధర్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, రాములు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌కు నాయకుల నివాళి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని రంగుండ్ల తండాకు చెందిన ఆ తండా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంగోతు మంగ్తానాయక్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి లు వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ లీలాకోట్యా నాయక్, మాజీ ఎంపీపీ పెద్దిరాజు, నాయకులు రమణరాజు, రామకృష్ణ నాయక్, అర్కే, రాంరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జయ్‌వీర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి ఉన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



మాడుగులపల్లి : ఇఫ్తార్ విందులో సిద్ధార్థ

మిర్యాలగూడ : ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మగ్దూం పాషా, జిల్లా నాయకులు మదార్ బాబాలు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడారు. దామరచర్లలో మండలంలోని వాడపల్లి గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని నల్లమోతు సిద్ధార్థ ప్రారంభించారు. అలాగే దామరచర్లలోని మసీదులో ముస్లింల సోదరులకు ఆయన రంజాన్ తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహమ్మద్ ఇలియాజ్, జావిద్, సలీం, బీఆర్ఎస్ నాయకుడు ఎండి.ఖాదర్, ఫహీమొద్దిన్, మాజిద్, ఖాజా మొయినొద్దిన్, జాని, రహమాన్‌ఖాన్, హబీబ్ పాల్గొన్నారు.

సర్వమతాల సారం ఒక్కటే

మాడుగులపల్లి : సర్వమతాల సారం ఒక్కటేనని, అన్నిమతాల వారు ఐక్యతతో మెలిగినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే భాస్కర్‌రావు తనయుడు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మండలంలోని తోపుచర్ల గ్రామంలో గురువారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు జానీమియా, ఉపాధ్యక్షుడు సత్తార్, అమీర్ సాబ్, ఖాసీం, రసూల్, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎస్ఐ నరేష్‌కుమార్, ఏఎస్ఐ జాఫర్, ఆర్ఐ అక్తర్ అలీ పాల్గొన్నారు.

ఉపాధి హామీలో కొత్త పనులు గుర్తించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ

మిర్యాలగూడ : ప్రతి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కింద కొత్త పనులు గుర్తించి అంచానాలను తయారు చేసుకోవాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మీ సిబ్బందికి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి రోజు 150మంది కూలీలతో పని చేయించాలని, ఉపాధిహామీలో కొలతల ప్రకారం కూలీలతో పని చేయించాలన్నారు. గ్రీన్ ప్లాన్ ప్రకారం మొక్కలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. కంపోస్ట్ షెడ్‌లో వారం రోజుల్లో కంపోస్టును తయారు చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీల్లో శ్మశాన వాటికలను వాడుకలోకి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణ స్థలాల నుంచి ఎంపిక చేసి అంచనాలను తయారు చేసి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులందరూ డీఎస్ఆర్ అటెండెన్స్ ఉదయం 9గంటలలోపు చేయాలన్నారు. ఇంటి పన్నులను ఈనెల 30లోపు తయరు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ టీ.వీరారెడ్డి, ఇన్‌చార్జ్ ఏపీఓ కళావతి, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న జైవీర్‌రెడ్డి

నిడమనూరు: కాంగ్రెస్ నేత కుందూరు జైవీర్‌రెడ్డి మండలంలోని రాజన్నగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ధాన్యం బస్తాల ఎగుమతులు జరుగడం లేదని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ధాన్యం కాంటాలు, ఎగుమతులపై తక్షణం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, సర్పంచ్ ముంగి జ్యోతిశివమారయ్య, ఎంపీటీసీ మజ్జిగపు లక్ష్మీవెంకటరెడ్డి, అంకతి సత్యం, నర్సింగ్ విజయ్, రమేష్ పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డికి పరామర్శ

మండలంలోని శాఖాపురం మాజీ సర్పంచ్ ఇరుగుల వెంకటరెడ్డిని కాంగ్రెస్ యువనేత కుందూరు జయవీర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఇరుగుల వెంకటరెడ్డి సతీమణి కమలమ్మ ఇటీవలనే అనారోగ్యంతో మృతి చెందిందని తెలుసుకుని తీవ్ర సంతాపం, సానుభూతిని తెలిపారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, ముంగిశివమారయ్య, నర్సింగ్ విజయ్, విశ్వనాదుల రమేష్, మోసాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పోలేపల్లి ఏసు, ఇషాక్, యాదగిరి, వెంకటయ్య పాల్గొన్నారు.

హాలియా : పట్టణంలోని మూడో వార్డుకు చెందిన గంజి సాంబయ్య మాతృమూర్తి గంజి రామచంద్రమ్మ అనారోగ్య కారణంతో బుధవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి గురువారం బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి చెందిన గంజి రామచంద్రమ్మ భౌతికాయానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గడ్డం రమణయ్య, బొంగరాల ఏసురాజు, సూర్యచంద్ర, శ్రీకాంత్ ఉన్నారు.

వీఓఏల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో ఉన్న వీఓఏల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ చూపాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం తమ సమస్యలురిష్కరించాలని కోరుతూ మిర్యాలగూడలో సమ్మెలో పాల్గొన్న వీఓఏల సమ్మెకు మద్దతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్, నాయకులు పిల్లుట్ల సైదులు, కందుకూరి రమేష్, వీఓఏలు కె. లక్ష్మి, చంద్రకళ తదితరులున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

పెద్దవూర : వీఓలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాన్ని అమలు చేయాలని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఐకేపీ వీఓల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరదిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, మురళీయాదవ్, నాయకులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మెకు సంపూర్ణ మద్దతు

నిడమనూరు : సెర్ప్ వీఓఏలు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు, సంఘీభావాన్ని కాంగ్రెస్ నాయకుడు కుందూరు జయ్‌వీర్‌రెడ్డి గురువారం ప్రకటించారు. మడల కేంద్రంలో వారు చేస్తున్న దీక్ష శిబిరంలో కూర్చొని మద్దతు, సంఘీభావం తెలిపారు. వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్‌చేశారు. ఆయన వెంట జెడ్పీటీసీ రామేశ్వరి, మట్టారెడ్డి, సత్యం, మారయ్య, విశ్వనాధుల రమేష్, లక్ష్మీనారయణ, యాదగిరి, పుల్లయ్య పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

దేవరకొండ : వేసవిలో అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ అగ్నిమాపక శాఖ అధికారి రాజునాయక్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం దేవరకొండ పట్టణంలోని స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో స్థానిక మహిళలకు అగ్ని ప్రమాదాలను నివారించేందుకు గాను తీసుకోవాలి్సన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది డెమో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జయప్రకాష్, వాసు, జగన్, సునీల్, ఫైర్ సిబ్బంది ఫయాజ్‌ఖాన్, మధు, పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

హాలియా : జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు హాలియా పట్టణంలో నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలు గురువారంతో ముగిశాయని హాలియా అగ్నిమాపక అధికారి యుగేందర్ ప్రసాద్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు రద్దీ ప్రదేశాల్లో ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ

నాగార్జునసాగర్ : స్థానిక మహాత్మాజ్యోతిరావు పూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించారు. డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను బుధవారం విడుదల చేశారు. వివిధ గ్రూపుల్లో విడుదలైన ఫలితాల్లో నల్లగొండ జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో సాగర్ కళాశాల మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ రజనీకాంత్ తెలిపారు. ఎంపీసీ 8.16ఉదయ్, ఎంపీసీఎస్‌లో 9.04సచిన్, ద్వితీయస్థానంలో నిలిచారు. బీజెడ్‌సీలో 8.72 కిషోర్, 8.72 సీహెచ్ రఘు, బీజెడ్‌జీలో 8.72 మనోహర్, 8.72 సిహెచ్ సందీప్, బీకాం సీఏలో పి.తరుణ్ 9.52 సాధించి కాలేజ్ టాపర్‌గా నిలిచాడు. బీఏటీ యశ్వంత్ 8.92 మంచి ఫలితాలు సాధించారని తెలిపారు. మంచిఫలితాలు సాదించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఏటీపీ చంద్రశేఖర్,అధ్యాపకులు అభినందించారు.

రంజాన్ తోఫా పంపిణీ



త్రిపురారంలో తోఫా పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

హాలియా : రంజాన్ పండుగను పురస్కరించుకొని కేజేఆర్ ట్రస్ట్ ఫౌండేషన్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం హాలియా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనేత కుందూరు జైవీర్‌రెడ్డి ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేసి మాట్లాడారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజారమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నారాయణగౌడ్, కౌన్సిలర్ సుధారాణి, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

త్రిపురారం : రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని గ్రామాల్లోని ముస్లిం సోదరులకు గురువారం రంజాన్ తోఫాను అధికారులు, ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కేసీ ప్రమీలా, ఎంపీపీ పాండమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రా రెడ్డి, త్రిపురారం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, కోఆప్షన్ మెంబర్ హుస్సెన్, దస్తగిరి, డిప్యూటీ తహసీల్దార్ సైదులు, పాల్గొన్నారు.

పెద్దవూర : నిరుపేద ముస్లింలకు కేసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మురళీధర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజుగౌడ్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని గురువారం వీడీఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తౌఫా పంపిణీ చేశారు. స్థానిక జనప్రియ గార్డెన్స్‌లో నిర్వహించిన 110మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తౌఫా పంపిణీ చేసినట్లు వీడీఎన్ ఫౌండేషన్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, లింగారెడ్డి, సర్పంచ్ లింగం యాదవ్, యాదగిరి, ఎండీ శుకూర్ ఉన్నారు.

నాగార్జునసాగర్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పేద ముస్లింలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అందజేసిన రంజాన్‌తోఫాను నందికొండలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు బ్రహ్మానంద రెడ్డి ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి గురువారం పంపిణీ చేశారు.